క్లుప్తంగా

దత్తాత్రేయస్వామికి విశేష పూజలు



శ్రీశైలంటెంపుల్: లోకకల్యాణం కోసం శ్రీశైలదేవస్థానం గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన శ్రీదత్తాత్రేయస్వామికి విశేష పూజలను దేవస్థానం అధికారులు, అర్చకులు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజ జరిపించారు. అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకాది, అర్చనలు చేసి ప్రసాద వితరణ గావించారు.

మహానందీశ్వరుడికి కల్యాణోత్సవం



మహానందీశ్వరస్వామి దంపతులు

మహానంది: మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు గురువారం కల్యాణోత్సవం పూజలను వైభవంగా నిర్వహించారు. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని, అర్చకుల ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవాచనం, అలంకార పూజ, మాంగళ్య ధారణ, అక్షింతల సమర్పణ పూజలు జరిగాయి. రాత్రి యాగశాలలో స్వామి,అమ్మవార్లకు ఏకాంత సేవ పూజలు శాస్త్రోక్తంగా చేపట్టారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

జీతాలు ఇప్పించండి

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం ప్రాజెక్ట్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వై.ఆశీర్వాదం, మండల అధ్యక్షుడు వై.శ్రీను వైద్యశాల డీడీఓ డాక్టర్ సోహైల్‌కు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఆరు నెలలుగా సంబందిత కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల నుంచి ఉద్యోగులకు జీతాలు అందక ఇబ్బంది పడుతున్నారని వివరించారు. దీనిపై స్పందించిన డాక్టర్ సోహైల్ విషయం జిల్లావైద్యాధికారి దృష్టికి తీసుకువెళ్లి వారికి జీతాలు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం కో-ఆర్డినేటర్‌కు సన్మానం




జైకాంత్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నందికొట్కూరు: వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం కో-ఆర్డినేటర్‌గా నియమితులైన క్రైస్తవ హక్కుల పోరాట నాయకుడు జైకాంత్‌కు గురువారం క్రైస్తవులు ఘనంగా సన్మానించారు. క్రైసవ హక్కుల పోరాట జోనల్ పాస్టర్ సెక్రటరీ దానమయ్య, కోశాధికారి వినయ్‌కుమార్, సియోను తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘ యూత్ ప్రసన్నకుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు బొలెద్దుల రామకృష్ణ శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జైకాంత్ మాట్లాడుతూ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం ముందుకు సాగుతానన్నారు. వైఎస్సార్‌సీపీలో గుర్తింపు రావడానికి సహకరించిన శాప్ రాష్ట్ర చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు

ఆత్మకూరు: మే 13న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ వేతనతో కూడిన సెలవును మంజూరు చేసిందని ఆత్మకూరు సహాయ కార్మిక అధికారి సారా మార్గరేట్ గురువారం తెలిపారు. వివిధ వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, దుకాణాలు, హోటళ్లు, ఇతర సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు వేతనంతో కూడిన సెలవును ప్రకటించడం జరిగిందన్నారు. ఇందువల్ల ప్రతిఒక్కరూ విధిగా మే 13న సెలవు దినంగా భావించి ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. నిబంధనను యజమానులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉపాధి పనుల పరిశీలన



కూలీల హాజరును పరిశీలిస్తున్న ఎంపీడీఓ

మిడుతూరు: మండలపరిధిలోని వీపనగండ్ల గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులను గురువారం ఎంపీడీఓ గంగావతి పరిశీలించారు. ఎంపీడీఓ మట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఉపాధి పనులు చేపట్టాలని, సరైన వేతనం వస్తొందని చెప్పారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పని ప్రదేశానికి త్వరగా చేరుకొని ప్రభుత్వ నింధనల మేరకు పనులు చేపట్టాలని కూలీలకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ జయంతి, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- వేల్పనూరులో ఏ ఒక్కరైనా లబ్ధిపొందలేదని నిరూపించగలవా?
- టీడీపీ నేత బుడ్డాకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సవాల్
- వెలుగోడు మండలంలో ఎంపీ పోచాతో కలసి ఎన్నికల ప్రచారం



మోత్కూరు గ్రామంలో రోడ్‌షో నిర్వహిస్తున్న దృశ్యం



మాధవరంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి



బోయరేవుల గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా, చిత్రంలో బుడ్డా శేషారెడ్డి

వెలుగోడు: వైఎస్ జగన్ ప్రభుత్వంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందాయని, ఎవరికైనా అందలేదని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి చూపించగలడా అని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రశ్నించారు. బుడ్డా సొంత గ్రామం వేల్పనూరులో ఏ ఒక్కరికైనా సంక్షేమ పథకాలతో లబ్ధి పొందలేదని నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని, నామినేషను విత్‌డ్రా చేసుకుంటానని ఛాలెంజ్ చేశారు. అలా నిరూపించలేకపోతే బుడ్డా రాజశేఖరరెడ్డి తప్పుకుంటారా అని ప్రశ్నించారు. గురువారం మండలంలోని మాధవరం, మోతుకూరు, తిమ్మనపల్లి, బోయరేవుల, గుంతకందాల గ్రామాల్లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఊరూరా రోడ్ షో నిర్వహించగా జనం నీరాజనాలు పలికారు. ప్రతి ఊళ్లో పండుగ వాతావరణం నెలకొంది. జయహో జగనన్న, జై శిల్పా అంటూ నినాదాలతో హోరెత్తించారు. ప్రతి గ్రామంలోనూ వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజలు ఎంపీ, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆయా గ్రామాల్లో మాట్లాడారు.

ఐదేళ్లలో ఎన్నడూ లేనంత అభివృద్ధి

శ్రీశైలం నియోజకవర్గం ఇవాళ అభివృద్ధి బాటలో పరిగెత్తుతోందంటే దీనికి మూలం మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. ఈ ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశామని సగర్వంగా చెబుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి అడుగూ మరింత అభివృద్ధి చేసేందుకు వేస్తామని హామీ ఇచ్చారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరిందన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. బోయరేవుల గ్రామానికి చెందిన స్వామన్నను పార్టీ నుంచి బయటకు పంపించామని, ఆయనకు సంబంధించి 62 కుటుంబాలు టీడీపీలో చేరితే 500 కుటుంబాలు టీడీపీలో చేరినట్లు రాయించుకోవడం బుడ్డా రాజశేఖరరెడ్డికే చెల్లుతుందన్నారు. 500 కుటుంబాలు ఇప్పుడు టీడీపీలో చేరితే గతంలో ఆ పార్టీ బోయరేవులలో లేదా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

అభివృద్ధిలో భాగస్వాములు కండి

ఈ ఐదేళ్లకాలంలో రాష్ట్రంలోని ప్రతి పల్లెలో అభివృద్ధి జరిగిందని, ఈ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతూ మళ్లీ వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ముందుకురావాలని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. గడిచిన ఐదేళ్లలో రెండు సంవత్సరాలు కరోనా ఉన్నప్పటికీ సీఎం వైఎస్ జగన్ అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అండగా నిలిచారన్నారు. చంద్రబాబు కల్లబొల్లి మాటలు నమ్మొద్దని సూచించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకుంటే అన్ని గ్రామాలను కలిపే రోడ్లను బీటీ రోడ్లుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం

వైఎస్సార్‌సీపీ శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి పిలుపునిచ్చారు. బోయరేవుల రోడ్‌షోలో శేషారెడ్డి మాట్లాడుతూ..అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కూటమి నేతల మాయ మాటలు నమ్మొద్దని కోరారు. కార్యక్రమంలో ఏపీఎస్‌పీడీసీఎల్ రీజనల్‌కో-ఆర్డినేటర్ శశికళారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, నాయకులు బోగోలు శివశంకర్ నాయుడు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరెడ్డి, బోగోలు సుదర్శనం, మధు, రమణ, నాగేశ్వరరావు, ముంతల విజయభాస్కర్‌రెడ్డి, రమణారెడ్డి, మేలు శివయ్య, శివుడు, ఎంపీటీసీ సుమలత, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వేల్పనూరులో రూ.2 కోట్లతో అభివృద్ధి

నియోజకవర్గంలో అభివద్ధి జరగలేదని, సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం లేదని బుడ్డా రాజశేఖరరెడ్డి ఆరోపిస్తున్నారని, ఇది ఎంత వరకు సమంజసమన్నారు. అభివృద్ధి ఆయన స్వగ్రామంలోనే కనిపిస్తుందని, రూ.2 కోట్లతో నూతనంగా వేల్పనూరు పీహెచ్‌సీని నిర్మించామని, గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు అన్ని గ్రామాల్లో నిర్మించామని, ఇదంతా అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. తిమ్మన్నపల్లె గ్రామంలో తన సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే శిల్పా హామీ ఇచ్చారు. అమలు కానీ హామీలు ఇస్తూ మోసం చేసేందుకు చంద్రబాబు మళ్లీ మీ ముందుకు వస్తున్నారని, ఇలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే శిల్పా సూచించారు.

రైతుల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న బైరెడ్డి మల్లికార్జునరెడ్డి



విజేతలైన వృషభాల యజమానులకు నగదు అందజేస్తున్న సర్పంచ్ పీఎం నాగిరెడ్డి, నాయకులు

జూపాడుబంగ్లా: రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు బైరెడ్డి మల్లికార్జునరెడ్డి తెలిపారు. శ్రీలక్ష్మీరంగనాథస్వామి జాతరను పురస్కరించుకొని గురువారం తర్తూరులో అంతర్ రాష్ట్రస్థాయి ఆరుపళ్ల ఎద్దుల బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. బైరెడ్డి మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ పెద్దముంతల నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసిసుధాకర్ రెడ్డి, జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఐదేళ్ల పాలనలో రైతులు అభివృద్ధి చెందేలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. తర్తూరు శ్రీలక్ష్మీరంగనాథస్వామి ఆశీర్వాదాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు పంటలు బాగా పండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎద్దుల యజమానులను శాలువకప్పి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం బైరెడ్డి మల్లికార్జునరెడ్డిని సర్పంచ్ పెద్దముంతల నాగిరెడ్డి సత్కరించి, స్వామివారి చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎల్లారెడ్డి, మద్దిలేటిరెడ్డి, దొడ్డా సుధాకర్, సొసైటీ చైర్మన్ వెంకటరమణ, మండడి సతీష్‌రెడ్డి, మల్లారెడ్డి, శివనాగిరెడ్డి, ఉపసర్పంచ్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వృషభాల జయకేతనం

బండలాగుడు పోటీల్లో తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లా, ఐజ మండలం, జరదొడ్డి గ్రామానికి చెందిన భూమా భీం రెడ్డికి చెందిన ఎద్దులు మొదటిస్థానంలో నిలిచి రూ.40వేలు దక్కించుకున్నాయి. ఉయ్యాలవాడకు బోరెడ్డి రాజారెడ్డి ఎద్దులు ద్వితీయస్థానంలో రూ.30వేలు, కొవ్వూరు నాగేశ్వరరెడ్డి వృషభాలు తృతీయస్థానంలో రూ.20వేలు కైవసం చేసుకున్నాయి. గడివేముల మండలం, కొరటమద్ది పోతిరెడ్డి శివప్రియ ఎద్దులు నాల్గొవ స్థానంలో రూ.15వేలు, ఉయ్యాలవాడ సుధాకర్ వృషభాలు ఐదోస్థానంలో రూ.10వేలు, జక్కిలేరుకు డాక్టర్ రషీదు ఎద్దులు ఆరో స్థానంలో నిలిచి రూ.8వేలు గెలుచుకున్నాయి. జరదొడ్డికి చెందిన రాయపురం నల్లారెడ్డి ఎద్దులు ఏడో స్థానంలో రూ.5వేలు, పెద్దకొట్టాల సంజాముల భారతి ఎద్దులు ఎనిమిదో స్థానంలో నిలిచి రూ.4వేలు దక్కించుకున్నాయి. విజేతలైన ఎద్దుల యజమానులకు సర్పంచ్ పెద్దముంతల నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దముంతల మహేష్, సుంకిరెడ్డి, పుల్లారెడ్డి, పీఎం శ్రీనివాసరెడ్డి, రంగారెడ్డి, వలిబాషా, పీఎం శివశంకర్ రెడ్డి, బి.సుంకిరెడ్డి, ఎం.పాండురంగస్వామి, బి.రఘునాథరెడ్డి, బహుమతిదాతలు షేక్‌అబ్దుల్ రహత్‌జబ్బార్, జ్యోతి రామలింగేశ్వరరెడ్డి, తదితరులు బహుమతులు అందజేశారు.



బుడ్డా శేషారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరుతున్న నాయకులు

వైఎస్సార్‌సీపీలో చేరిక

ఆత్మకూరు: పట్టణంలోని 13వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు ఖలీల్, రాహుల్, సైకిల్‌షాపు జిలానీ ఆధ్వర్యంలో 20 కుటుంబాలకు చెందిన టీడీపీ నాయకులు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే చక్రపాణిరెడ్డిని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిల ఫ్యాన్ గుర్తులకు ఓటు వేసి భారీ మెజార్టీతోగెలిపించాలని కోరారు. సైకిల్‌షాపు జిలానీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి పనులకు, ఎమ్మెల్యే చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలకు ఆకర్షితులై పార్టీలోకి చేరినటు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు యల్లప్ప, గోకారి తదితరులు పాల్గొన్నారు.

శిల్పాకు మద్దతుగా కుటుంబ సభ్యుల ప్రచారం



ఆత్మకూరులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యేసతీమణి శిల్పా భాగ్యలక్ష్మి



జమ్మినగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా కుమారుడు కార్తీక్‌రెడ్డి , కూతురు శ్వేతారెడ్డి

ఆత్మకూరు: అసెంబ్లీ ఎన్నికల్లో తన భర్త శిల్పా చక్రపాణిరెడ్డిని మరోసారి ఆదరించి గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సతీమణి శిల్పా భాగ్యలక్ష్మి కోరారు. పట్టణంలోని నీళ్లతొట్టి వీధిలో గురువారం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎంగా జగనన్నను, ఎమ్మెల్యేగా తన భర్త శిల్పా చక్రపాణిరెడ్డిని మళ్లీ గెలిపించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ గెలిపిస్తే ఆత్మకూరును మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అహ్మద్‌రసూల్, సిసువుల్లా, ఇస్మాయిల్, మహబూబ్, కరిముల్లా, మౌలాలి, సుల్తాన్, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

కుమారుడు, కుమార్తె ప్రచారం

వెలుగోడు: శ్రీశైలం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డిని గెలిపించాలని ఆయన కుమారుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు శిల్పా కార్తీక్‌రెడ్డి, కూతురు శ్వేతా రెడ్డి పట్టణంలో ఇంటింటి ప్రచారం చేశారు. గురువారం జమ్మినగర్‌లో కార్తీక్‌రెడ్డి, శ్వేతారెడ్డి చేపట్టిన ప్రచారానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. మా ఓటు ఫ్యాన్ గుర్తుకే అంటూ జమ్మినగర్ ప్రజలు ఎదురెళ్లి ఈ ప్రభుత్వంలో తాము పొందిన లబ్ధిని వివరిస్తూ మద్దతు తెలిపారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు శిల్పా చక్రపాణిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డి ఈ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ కొడావత్ శంకర్ నాయక్, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు బళ్లాని వెంకట సత్యనారాయణ, నాయకులు మాలిక్, షంషీర్ అలీ, గిరిజనులు పాల్గొన్నారు.

శ్రీశైలం నియోజకవర్గానికి 41 నామినేషన్లు



శిల్పా చక్రపాణిరెడ్డి తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న విజయ్‌చౌదరి

ఆత్మకూరు: ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ చివరిరోజు శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి గురువారం 15 నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల అధికారిణి సుధారాణి తెలిపారు. మొత్తం 41 మంది తమ నామినేషన్లను దాఖలు చేసినట్లు వెల్లడించారు. చివరిరోజు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి తరపున 4వ నామినేషన్‌ను విజయ్‌చౌదరి దాఖలు చేశారన్నారు. అలాగే జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ తరపున చింతా నాగేశ్వరరావు మూడో సెట్‌ను అందించారని, వైఎస్సార్‌సీపీ తరపున శిల్పా కార్తీక్‌రెడ్డి నామినేషన్‌ను వైఎస్సార్‌సీపీ నాయకుడు మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్, జయభారత్ పార్టీ తరపున సికిందర్‌బాషా, బీఎస్పీ తరపున పల్లె చంద్రశేఖర్, జాతీయ జనసేన పార్టీ తరపున జయనారపురెడ్డి, జైభీమారావు భారత్ పార్టీ తరపున సుస్మిత, జైహిందుస్థాన్ పార్టీ తరపున యల్లంపల్లి లోకేశ్వర్‌రెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా నాగస్వామినాయక్, ఎస్‌డీపీఐ పార్టీ తరపున మహబూబ్‌బాషా, ఇండిపెండెంట్ అభ్యర్థిగా తిమ్మయ్య, టీడీపీ తరపున బుడ్డా శైలజ, నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇస్మాయిల్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా రాజమ్మ, నేషనల్ మహాసభ పార్టీ అభ్యర్థిగా మల్లికార్జున నామినేషన్ దాఖలు చేసినట్లు చెప్పారు.

నందికొట్కూరు స్థానానికి 47 నామినేషన్లు

నందకొట్కూరు: నందికొట్కూరు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల పర్వం గురువారంతో ముగిసింది. చివరిరోజు ఎనిమిది మంది నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 18 నుంచి చివరి రోజు వరకు దాఖలైన నామినేషన్ల సంఖ్య-47కు చేరింది. చివరిరోజు టీడీపీ తరపున బండి జయరాజు, కాంగ్రెస్ పార్టీ నుంచి ఆర్థర్‌తో పాటు ఆయా పార్టీల నుంచి మరో ఆరుగురు నామినేషన్లు వేశారు. నామినేషన్లను శుక్రవారం రిటర్నింగ్ అధికారి దాసు పరిశీలించి ఏమైనా లోపాలుంటే అభ్యర్థుల నామినేషన్లను తిరిస్కరించి, అర్హులైన వారి పేర్లను ప్రకటించనున్నారు.

నేడు బండిఆత్మకూరు మండలంలో ప్రచారం

మహానంది: బండిఆత్మకూరు మండలంలో శుక్రవారం శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి నారాయణపురం, చిన్నదేవలాపురం, సంతజూటూరు గ్రామాల్లో ప్రచారం సాగిస్తారన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి పెద్దదేవలాపురం, బోధనం, పరమటూరు గ్రామాల్లో పర్యటిస్తారన్నారు.

ఎన్నికల నియమావళిని అతిక్రమించొద్దు

కొత్తపల్లి: ఎన్నికల నియమావళిని ఏ ఒక్కరూ అతిక్రమించ కూడదని ఎంపీడీఓ జవహర్‌బాబు సూచించారు. గురువారం మండలంలోని గువ్వల కుంట్ల, బండినాయిని పాలెం, కొత్తపల్లి గ్రామాలలో ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పబ్లిక్ పరిసరాలను పరిశీలించారు. పోస్టర్లు, బ్యానర్లు ఉంటే తొలగించామని చెప్పారు. కొన్ని చోట్ల శిలాఫలాకాలకు అతికించిన పేపర్లు తొలగిపోవడంతో వాటిని మరలా అతికించామని చెప్పారు.

శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా చేరికలు





శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరుతున్న వెంగళరెడ్డి కాలనీ నాయకులు, అప్పలరావు వీధి కార్యకర్తలు

ఆత్మకూరు: వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో వెంగళ్‌రెడ్డి కాలనీ, అప్పారావు వీధిలో గురువారం వైఎస్సార్‌సీపీలోకి భారీ చేరికలు జరిగాయి. వెంగళ్‌రెడ్డి కాలనీలో మాజీ వార్డు సభ్యులు మహరూన్‌బీ, అమీర్‌బాషా, రహ్మద్‌బీ, చాంద్‌బాషాల ఆధ్వర్యంలో 50 కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే అప్పలరావు వీధిలో వైఎస్సార్‌సీపీ నాయకులు జక్కమురళి ఆధ్వర్యంలో ఏడుకొండలు, రవణమ్మ, కొండమ్మ, రాము, యేసన్న, రఘుస్వామిరెడ్డిలతో పాటు వంద కుటుంబాలకు చెందిన టీడీపీ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి సమక్షంలో ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరందరికి కార్తీక్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో తన తండ్రి శిల్పా చక్రపాణిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీలో చేరిన మహరూన్‌బీ, ఏడుకొండలు, చాంద్‌బాషా మాట్లాడుతూ తాము సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడి చేస్తున్న అభివృద్ధికి మెచ్చి వైఎస్సార్ సీపీలోకి చేరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు సయ్యద్‌మీర్, వార్డు సభ్యులు బోయ పార్వతి, బోయ శంకర్, చాంద్‌బాషా, జక్కామురళి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



గాజులపల్లె ఆర్ఎస్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మహానంది: మండలంలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. గురువారం గోపవరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ ముఖ్యనేత బాచం నాగేశ్వరరెడ్డి గ్రామ సర్పంచ్ వంకె సుదర్శనం, నాయకులు ఏవీ కృష్ణారెడ్డి తదితరులతో చర్చించారు. తిమ్మాపురంలో మండల యువనేత ఒంటెద్దు వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ పగడాల నాగరాజు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం కొనసాగించారు. గాజులపల్లె ఆర్ఎస్‌లో నాయకులు కందుల శ్రీనివాసులు, బాలయ్య, శేషు, పరదేశి అనిల్, దాస్, కారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇంటింటా పర్యటించారు. బండిఆత్మకూరులో మాజీ ఎంపీపీ దేను వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచ్ అవుటాల నాగేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. శింగవరంలో ఎంపీటీసీ రామయ్య, నాయకులు చక్రపాణి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. పెద్ద దేవలాపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దూదేకుల బాబు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మలేరియాపై జాగ్రత్త వహించండి

కొత్తపల్లి: ప్రతి ఒక్కరూ మలేరియాపై జాగ్రత్త వహించాలని వైద్యాధికారిణి దీపానాగవేణి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మలేరియా అనేది దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. 10 నుంచి 30 రోజుల వరకు జ్వరం హఠాత్తుగా రావడం, తగ్గడం వంటివి జరుగుతాయన్నారు. ఈ వ్యాధిని దోమలను అదుపుచేయడం, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ బాలకృష్ణ, పీహెచ్ఎన్ ఆయేషాబేగం, సూపర్‌వైజర్లు దేవకరుణమ్మ, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలి



బండిఆత్మకూరు మండల నాయకులతో మాట్లాడుతున్న శిల్పా కార్తీక్‌రెడ్డి

మహానంది: విభేదాలు ఉంటే పక్కన పెట్టాలని, నాయకులు, కార్యకర్తలు అనే తేడా లేకుండా అందరూ రానున్న ఇరవై రోజులు కష్టపడి వైఎస్సార్‌సీపీని గెలుపించుకోవాలని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తనయుడు, నియోజకవర్గ యువనేత శిల్పా కార్తీక్‌రెడ్డి కోరారు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిని మరోసారి గెలిపించాలనే లక్ష్యంతో ఆయన మహానంది, బండిఆత్మకూరు మండలాల్లో విస్తృతంగా పర్య టిస్తూ నాయకులను సమన్వయపరుస్తూ ముందుకు సాగారు. ఆయన మాట్లాడుతూ ఎవరికి ఏ కష్టం వచ్చినా శిల్పా చక్రపాణిరెడ్డి ముందుండి సా యం చేస్తారన్నారు. పార్టీ మండల అధ్యక్షులు కొమ్మా మహేశ్వరరెడ్డి, బారెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుంభోత్సవ కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరిపించాలి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఈఓ పెద్దిరాజు

శ్రీశైలంటెంపుల్: శ్రీభ్రమరాంబాదేవికి జరిపించే కుంభోత్సవ సంబంధిత కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరిపించాలని శ్రీశైల దేవస్థాన ఈఓ డి.పెద్దిరాజు ఆదేశించారు. గురువారం శ్రీశైలంలోని భ్రమరాంబాదేవి అతిథిగృహంలో కుంభోత్సవ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. క్షేత్ర పరిధిలో జంతు, పక్షు బలుల నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. మైక్ ద్వారా భక్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. శుక్రవారం అమ్మవారి దర్శనాల సమయంలో క్యూలైన్లలో తొక్కిసలాట లేకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షలో శ్రీశైలం సీఐ ప్రసాదరావు, ఎస్ఐ గంగయ్యయాదవ్, డీఈఓ రవణమ్మ, ఈఈ వి.రామకృష్ణ, మురళీధర్‌రెడ్డి, ఏఈవో మోహన్, హరిదాసు, మల్లికార్జునరెడి తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందిస్తున్న జగన్‌ను ఆదరించండి



ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

శ్రీశైలంటెంపుల్: కులం, మతం, పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి, రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎంఏ.రజాక్ కోరారు. శ్రీశైలంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కొత్తపేట, శ్రీగిరి కాలనీ, ఎస్టీ కాలనీ, వడ్డెర కాలనీ, అన్నదానం వెనుక లైన్, పెద్దసత్రం తదితర ఏరియాలలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, ఎమ్మెల్యే శిల్పా చేసిన అభివృద్ధిని వివరించారు. మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీలతో ఎంపీగా పోచా , ఎమ్మెల్యేగా శిల్పాను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, కుమార్, సవమ్మ, ప్రభావతి, కోటమ్మ, శరత్, రత్నం పాల్గొన్నారు.